GOLCONDA TIMES NEWS

# గోల్కొండ టైమ్స్

www.golcondatimes.com | బుధవారం 28, మే 2025 | పేజీలు : 03




## జూన్ 2 కవిత కొత్త పార్టీ ?

03

రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు



## శ్రీలంకకు భారత ఉప్పు

03

3,050 మెట్రిక్ టన్నులు అందజేత

## వైరా మాజీ ఎమ్మెల్యే కన్నుమూత..

సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్



02

### ముందస్తు ప్రణాళికతో పని చేయాలి

# అధికారులు పని చేయాలి

### వానాకాలం పంటల సాగులో తక్షణ చర్యలు తీసుకోవాలి



- జూన్ 1 నాటికి నివేదికలు అందజేయాలి
- రాష్ట్ర వ్యాప్తంగా 90 శాతం మేరకు ధాన్యం సేకరణ పూర్తి
- ధాన్యం సేకరణ విషయంలో కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలి
- అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆదేశం
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్
- అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన సీఎం

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో**

రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు ప్రణాళికతో పని చేయాలి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచడం, మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి కీలకమైన అంశాలపై మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. రాష్ట్రంలో 15 రోజులు ముందుగానే రుతుపవనాలు ప్రవేశించడంతో వానాకాలం సీజన్‌లో పంటల సాగు విషయంలో రైతులకు అవసరమైన తక్షణ చర్యలపై మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, ఇతర మంత్రులతో కలిసి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి పలు సూచనలు చేశారు.

సీజన్‌కు అనుగుణంగా తీసుకోవలసిన చర్యలపై ఆయా జిల్లాల ఇంచార్జి మంత్రులు 29, 30 తేదీల్లో జిల్లా కలెక్టర్లతో సమీక్షా సమావేశాలు నిర్వహించి జూన్ 1 నాటికి నివేదికలు..

**మిగతా 2వ పేజీలో..**



## గీతంలో ఎన్‌సీసీ శిబిరం

- ప్రారంభించిన కల్నల్ రమేష్ సరియాల్
- క్రమశిక్షణతో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని క్యాడెట్లకు సూచన
- అంకితభావం, క్రమశిక్షణ, స్నేహ స్ఫూర్తితో మెలగాలి

03



## జిల్లాల్లో అతి భారీ వర్షాలు ?

రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించడంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. మరో 4 రోజులపాటు వర్షాల ప్రభావం ఉంటుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. బుధవారం పలు జిల్లాల్లో అతి భారీ వర్షాలకు అవకాశం ఉందని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు హెచ్చరికలు జారీ చేశారు.

**- గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో**

# ముందస్తు ప్రణాళికలతో పని చేయాలి



మొదటి పేజీ తరువాత..

అ ంద జేయాల ని చెప్పారు. రాబోయే నెల రోజులు పూర్తి స్థాయిలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తూ అధికార యంత్రాంగాన్ని పరుగెత్తించాల్సిందేనని స్పష్టం చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈసారి అత్యధికంగా 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, సేకరించిన ధాన్యంపై 48 గంటల్లో రైతులకు రూ.12,184 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 90 శాతం మేరకు ధాన్యం సేకరణ పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ఈ సందర్భంగా కలెక్ట ర్లను అభినందించారు. అలాగే, రుతుపవనాలు ముందుగా రావడంతో మిగతా ధాన్యం సేకరించే విషయంలో అక్కడక్కడ ఇబ్బందిగా మారిన విషయాన్ని ప్రస్తావించి తీసుకోవలసిన చర్యలను వివరించారు.

అంటువ్యాధులు ప్రబలకుండా తీసుకోవాలి..

రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 29 శాతం అధిక వర్షపాతం నమోదైందని, సీజన్ ముందుగా రావడంతో ప్రత్యేకంగా వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. మిగిలిపోయిన చోట ధాన్యం సేకరణ విషయంలో కలెక్టర్లు ప్రో యాక్టివ్‌గా ఉండాలని, వానాకాలం సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా తీసు కోవలసిన జాగ్రత్తలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, ఇసుక అక్రమ రవాణా నియంత్రణ వంటి అంశాలపై కలెక్టర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేపట్ట నున్న కార్యక్రమాలు, ముందస్తు ఏర్పాట్లపై కలెక్టర్లకు వివ రించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, తెలంగాణ సీఎస్ కె.రామకృష్ణారావు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి..

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అను గుణంగా తగిన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధి కారులు అందుబాటులో ఉండాలని, జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్తు విభాగాలు సమన్వ యంతో పని చేయాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిల్వ లేకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా చూడాలని ముఖ్యమంత్రి చెప్పారు. నగరంలో ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా, ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని అన్నారు. వర్షాలు కురుస్తున్న ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు వర్షాల పరిస్థితిని సమీక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముందస్తు వర్షాల కారణంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలు వచ్చే ప్రమాదం ఉంటుందని ముఖ్యమంత్రి వైద్య ఆరోగ్య శాఖను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ఏజెన్సీ ఏరియాలు, అటవీ ప్రాంతాలున్న జిల్లాల కలెక్టర్లు ప్రజారోగ్యంపై దృష్టి సారించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో కోవిడ్ కేసులు కూడా నమోదవుతున్నాయని, అన్ని జిల్లాల్లోనూ సీజన్‌కు అనుగుణంగా తగిన ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని ఆదేశించారు.








**స్వాతంత్ర్య పోరాటయోధుడు, నవ భారత నిర్మాత, దేశ తొలి ప్రధానమంత్రి, భారతరత్న జవహర్‌లాల్ నెహ్రూ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మహానేతకు ఘనంగా నివాళులర్పించారు. జూబ్లీహిల్స్ ముఖ్యమంత్రి నివాసంలో ఆ మహ నీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ప్రజాస్వామిక, ప్రగతిశీల భారతావనికి పునాది వేసిన మహనీయుడు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూని స్మరించుకున్నారు.**

**- గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**



# కారుణ్య నియామక పత్రం అందజేత

**గోల్కొండ టైమ్స్, హైదరాబాద్**

19 ఏళ్లుగా కారుణ్య నియామకం కోసం ఎదురు చూస్తున్న ఓ మహిళ కలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నెరవేర్చింది. హోం శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా నియామక ఉత్తర్వులు ఇచ్చి ఆ కు టుంబం లో సంతోషం నింపారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. వరంగల్ కు చెందిన హెడ్ కానిస్టేబుల్ బి.భీమ్ సింగ్ సర్వీస్ లో ఉండగా 24.09.1996లో ఎన్ కౌంటర్ లో మరణించారు. తండ్రి మరణం నేపథ్యంలో కారుణ్య నియామకం కోసం ఆయన కూతురు బి. రాజ శ్రీ దరఖాస్తు చేసుకున్నారు. అయితే వివిధ సాంకేతిక కారణాలు చూపిస్తు గత ప్రభుత్వాలు ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి నిరాకరిం చాయి. రాజ శ్రీ అనేక సార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయింది. అయితే రాజ శ్రీ సమస్యను వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. మానవతా దృక్పథంతో స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి నిబంధనలు సడలించైనా సరే ఉద్యోగం ఇవ్వాలని సీఎంవో అధికారులకు సూచించారు. ఈ నేపథ్యంలో హోం శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో రాజ శ్రీ తన కుటుంబంతో కలిసి వచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు.

# వైరా మాజీ ఎమ్మెల్యే కన్నుమూత..

- **గుండెపోటుతో తుది శ్వాస విడిచిన మదన్ లాల్**
- **ప్రముఖుల సంతాపం**

**గోల్కొండ టైమ్స్, ఖమ్మం**



వైరా మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ కన్ను మూశారు. నాలుగు రోజుల క్రితం తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఏఐజీ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు. అయితే మంగళవారం గుండెపోటు రావడంతో మాజీ ఎమ్మెల్యే తుదిశ్వాస విడిచారు. 2014 సెంబ్లీ ఎన్నికల్లో వైరా నుంచి వైసీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచి బీఆర్ఎస్‌లో చేరారు మదన్ లాల్. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ప్రస్తుతం బీఆర్ఎస్ వైరా నియో జకవర్గ ఇంఛార్జిగా మదన్ లాల్ ఉన్నారు. మదన్ లాల్ మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో పాటు సీఎం రేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ నేతలు సంతాపం తెలియజేశారు.

**సీఎం రేవంత్ సంతాపం..**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ మృతి పట్ల ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సంతాపం తెలిపారు. మదన్ లాల్ ఆత్మకు శాంతి చేకూరా లని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలి యజేశారు.

**మదన్‌లాల్ మృతిపై కేసీఆర్..**

ఖమ్మం జిల్లా వైరా మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బానోత్ మదన్ లాల్ మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సంతాపం ప్రకటించారు. మదన్ లాల్ మరణం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించిందని విచారం వ్యక్తం చేశారు. మదన్ లాల్ మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

**వారి కుటుంబానికి తీరని లోటు..**

వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ మృతి పట్ల తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గతంలో వైసీపీ, బీఆర్ఎస్‌లో ఉన్నపుడు ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. మదన్ లాల్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.

వెన్‌కాబ్ ఫ్రెష్ చికెన్
Vencobb RNR Fresh Chicken
No.1 & the Tastiest Chicken in the world

| | |
|---|---|
| ఫార్మ్ రేటు | - 115 |
| రిటైయిల్ లైవ్ | - 137 |
| విత్ స్కిన్ | - 199 |
| స్కిన్‌లెస్ | - 226 |

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీ చేయడమైనది
condition apply

# గీతంలో ఎన్‌సీసీ శిబిరం

- ప్రారంభించిన కల్నల్ రమేష్ సరియాల్
- క్రమశిక్షణతో బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని క్యాడెట్లకు సూచన



**గోల్కొండ టైమ్స్, పటాన్‌చెరు**

గీతం డీమ్డ్ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో 33 బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం నిర్వహిస్తున్న సంయుక్త వార్షిక శిక్షణా శిబిరాన్ని (సీఏటీసీ-III) కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ రమేష్ సరియాల్ మంగళ వారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్యాడెట్లు కఠినమైన శిక్షణతో విలువైన జీవిత నైపుణ్యాలను నేర్చుకోవడానికి, వ్యక్తిత్వాన్ని పెంపొందించుకోవడానికి ఒక వేదికగా ఇటువంటి శిబిరాలు ఉపకరిస్తాయని కల్నల్ సరియాల్ తెలిపారు. అంకితభావం, క్రమశిక్షణ, స్నేహ స్ఫూర్తితో మెలగాలని క్యాడెట్లకు సూచించారు. వ్యక్తులుగా మాత్రమే కాకుండా, దేశంలోని బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇదో మంచి అవకాశంగా అభివర్ణించారు. ప్రతి సవాలునూ స్వీకరించి ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆయన అభిలషించారు. దేశభక్తి, నిస్వార్థ సేవల ప్రాధాన్యాన్ని క్యాడెట్లకు కల్నల్ సరియాల్ వివరించారు. డ్రిల్, శారీరక శిక్షణ (పీటీ), యోగా వంటి రోజువారీ కార్యక్రమాలతో పాటు ఆతిథ్య ఉపన్యాసాలు, సైద్ధాంతిక మాడ్యూళ్లను క్యాడెట్ల సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్టు చెప్పారు. క్యాడెట్లంతా ఒకరితో మరొకరు సంభాషించుకోవాలని, కొత్త స్నేహాలను నిర్మించుకోవాలని సూచించారు. జీవితం అనేక సవాళ్లను మన ముందు ఉంచుతుందని, స్థితిస్థాపకత, పరిపక్వత, సమష్టి కృషితో వాటిని అధిగమించి విజయాన్ని సాధించాలని సూచించారు. ఎన్ సీసీ నిర్వహణ కోసం మంచి వసతు లను కల్పించిన గీతం యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. పది రోజుల శిబిరంలో తెలంగాణ వ్యాప్తంగా 600 మంది క్యాడెట్లు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో సుబేదార్ మేజర్, అసోసియేట్ ఎన్ సీ సీ ఆఫీసర్లు, తెలంగాణలోని ఎన్ సీసీ 9, 12, 32, 33వ బెటాలియన్ల క్యాడెట్లు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 31న బొంతపల్లిలో విగ్రహ ప్రతిష్టపన

**గోల్కొండ టైమ్స్, పటాన్‌చెరు**

గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన ఎల్లమ్మ పోచమ్మ చిత్తారమ్మ నాగదేవతల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాల కరపత్రమును గ్రామ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షులు కావలి శంకర్ మాట్లాడుతూ.. ఈనెల 31వ తేదీ శనివారం రోజున ఉదయం 8 గంటల నుండి గణపతిపూజ, పుణ్య వచనము, పంచగవ్య ప్రాసన, రుత్విక్ వరణము, అఖండ దీపారాధన, అగ్ని ప్రతిష్ట మండ పారాధన గణపతి హోమం విగ్రహాల ఊరేగింపు సాయంకాలం ప్రదోష పూజ జలాధివాసం, తీర్థప్రసాదాల వితరణ. జూన్ 1వ తేదీ ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు ఆవాహిత దేవత పూజమహాస్నాపనం అభిషేకము సాయంకాలం ప్రదోష పూజ దాన్యాధివాసం ఫలాదివాసం పుష్పాదివాసం షయాదివాసం, ఆదివాసాల తదుపరి తీర్థప్రసాదాల వితరణము జూన్ 2 సోమవారం వరకు పూజ కార్యక్రమాలు ఉంటాయన్నారు. తదుపరి తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం జరుపబడునని తెలిపారు. కార్యక్రమంలో బొంతపల్లి వీరభద్ర స్వామి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, పొన్నబోయిన లక్ష్మీనారాయణ, సుంకరి శంకర్, శ్రీ చూర్ణం, చక్రపాణి, ఎండి అజాం, గవ్వల అనిల్, ముద్దంగుల గోపాల్, బిక్షపతి రెడ్డి, ఉప్పరి వీరస్వామి, తలారి రాజు, చాకలి రాములు, గారెల మల్లేష్, అమ్మగారి శేఖర్, శిల్పావధాని నందన్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరు డీఎస్పీకి శుభాకాంక్షలు


**గోల్కొండ టైమ్స్, పటాన్‌చెరు**

పటాన్‌చెరు నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ప్రభాకర్‌ను ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్, పటాన్ చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్నేహపూర్వక వాతావరణం లో ప్రజా ప్రతినిధులు, పోలీసుల మధ్య పరస్పర సహకారంతో ముందుకు వెళ్లాలని వారు కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో విజయవంతమైన పదవి కాలాన్ని కొనసాగించాలని కోరారు. శాంతిభద్రతల పరిరక్షణ యువత అభివృద్ధి నేరాల నియంత్రణ మహిళల భద్రత వంటి తదితర అంశాలపై చర్చించడం జరిగింది. కార్యక్రమంలో సత్యనారాయణ, సుల్తాన్‌పూర్ శివశంకర్, అజ్మత్, సతీష్, కళ్యాణ్, మహేష్ పాల్గొన్నారు.



## ఐక్యత సంప్రదాయాల పరిరక్షణకు ఉత్సవాలు దోహదం

బీఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్



**గోల్కొండ టైమ్స్, పటాన్‌చెరు**

జిన్నారం మండల పరిధిలోని అందూరు గ్రామంలో కేతికి మల్లికార్జున స్వామి జాతరను గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ ఉత్సవాలకు పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్‌తో పాటు బి.ఆర్.ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఐలాపూర్ మాణిక్య యాదవ్ మాట్లాడుతూ ప్రజల ఐక్యత సంప్రదాయాల పరిరక్షణకు ఇలాంటి జాతరలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ఈ సందర్భంగా యాదవ సంఘం సభ్యులు గ్రామంలో ఏర్పాటు చేసిన ఉత్సవాలు సంతోషకరమన్నారు. గ్రామాలలో ఇలాంటి ఉత్సవాల వద్ద పండుగ వాతావరణం ఏర్పడుతుందన్నారు. ఆయన వెంట సత్యనారాయణ, శివశంకర్, అజ్మత్, మహేష్, సతీష్ పాల్గొన్నారు.



## శ్రీలంకకు భారత ఉప్పు

### 3,050 మెట్రిక్ టన్నులు అందజేత

**న్యూఢిల్లీ :**

తీరం వెంబడి భారీ వర్షాలు పెద్ద మొత్తంలో ఉప్పు నిల్వలను కొట్టుకుపోయిన తరువాత శ్రీలంక తీవ్ర ఉప్పు సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది, దీని ఫలితంగా ధరలు కిలోకు రూ.145 కు చేరుకున్నాయి. మద్దతు మరియు ప్రాంతీయ సంఘీభావానికి చిహ్నంగా, భారతదేశం 3,050 మెట్రిక్ టన్నుల ఉప్పును పంపడం ద్వారా సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. శ్రీలంక ఇటీవల భారతదేశం-పాకిస్తాన్ వివాదంలో భారతదేశానికి బలమైన మద్దతును ప్రకటించడంతో, రెండు దేశాలు సంబంధాలను బలోపేతం చేస్తున్నందున ఈ చర్య వచ్చింది.



## జూన్ 2 కవిత కొత్త పార్టీ ?

### రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

**గోల్కొండ టైమ్స్, తెలంగాణ బ్యూరో**

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తుందని జరుగుతున్న ప్రచారంపై సంచలన వ్యాఖ్యలు చేశారు బీజేపీ ఎంపీ రఘునందన్ రావు. జూన్ 2న కవిత కొత్త పార్టీ ఏర్పాటు చేస్తుందని వ్యాఖ్యానించారు. పార్టీ ప్రకటన అనంతరం షర్మిల తరహాలోనే కవిత తెలంగాణలో పాదయాత్ర చేస్తుందని తెలిపారు. అదే సమయంలో కవిత రాజకీయంగా వేస్తున్న అడుగులపై సందేహం వ్యక్తం చేశారు రఘునందన్ రావు. కేసీఆర్ దేవుడు, ఆయన పక్కన దెయ్యాలు ఉన్నాయని కవిత చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ.. దేవుడు, దెయ్యాల పక్కన పన్నెండు ఏళ్లుగా ఏం చేస్తున్నారని నిలదీశారు. బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవుతుందని భయంతోనే నాటకం స్టార్ట్ చేశారని ఆరోపించారు రఘునందన్ రావు. ఒకరితో గొడవ అయితే మరొకరు దగ్గరికి వెళ్లేలా గ్రూపులు క్రియేట్ చేసుకుంటున్నారన్నారు. మాట్లాడుకోవాలనుకుంటే తండ్రి, కూతురు మధ్య మధ్యవర్తి ఎందుకు వస్తారు అని ప్రశ్నించారు.

## సుప్రీంకోర్టు జడ్జీలుగా ముగ్గురు న్యాయమూర్తులు

**న్యూఢిల్లీ :**

సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్ ఆధ్వర్యంలో కూడిన కొలీజియం సోమవారం ముగ్గురు న్యాయమూర్తులను సుప్రీంకోర్టు జడ్జీలుగా ఎంపిక కోసం కేంద్రానికి సిఫారసు చేసింది. ఇందులో కర్నాటక హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్. వి.అంజరియా, గువాహటి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ విజయ్ బిష్ణోయ్, అలాగే బాంబే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.ఎస్.చందూర్కర్ ఉన్నారు. ఐదుగురు సభ్యుల కొలీజియం ఈ నిర్ణయం తీసుకుంది.

Publish, printed & Owned by GOLCONDA TIMES MEDIA NETWORK, Survey of INDIA, Uppal, Hyderabad -500039, Cont: +919542605665, +918977912565, mail us: golcondatimes99@gmail.com, E-mail: admin@golcondatimes.com.